# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బొల్లిబోత్తుల దేవదాసు ఏకగ్రీవంగా ఎన్నిక

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా జరిగిన పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా బొల్లిబొత్తుల దేవదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కోట కిషోర్ ప్రధాన కార్యదర్శిగా గాడిపల్లి ఎల్లంరాజు కోశాధికారిగా హనుమాన్ దాస్ జాయింట్ సెక్రటరీగా పాశుకంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది తలకొక్కుల రాజు గెలుపు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనను గెలిపోంచిన పద్మశాలి సంఘం నాయకులు యువత ముందుడి కష్టపడి గెలిపించిన ప్రతి పద్మశాలి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పద్మశాలి సంఘానికి తనవంతు కృషి గా అభివృద్ధి సాధ్యమైనంత వరకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గజ్వేల్ పట్టణంలో విజేతలు ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ చైర్మన్ గౌర్రె భాస్కర్ సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవుసాని వాసుదేవ్ గౌర్రె అనుఫ్ పద్మశాలి కుటుంబ సభ్యులు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్న దానం మహాదానం అన్ని దానలకన్నా అన్నదానం మిన్న

- **ఆర్యవైశ్య అన్నప్రసాద సేవసమితి సహారంతో, ఆర్యవైశ్య సంఘం జగదేవపూర్, మండలవారి ఆధ్వర్యంలో**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక కూరగాయల మార్కెట్ లో జగదేవపూర్ ఆర్యవైశ్య అన్నప్రసాద సేవ సమితి సహారంతో ఆర్యవైశ్య సంఘం జగదేవపూర్ మండల వారి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల హరినాథ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి అమావాస్య అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇది ఇలాగే కొనసాగిస్తామని ప్రతి నెల 30 నుండి 400 వరకు మంది భోజనాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగుళ్లపల్లి వెంకటేశం వల్లాల వెంకటేశం అయిత రాములు అయిత బాల్ రాజు అయిత విఠలేశం పెద్ది శ్రీనివాస్ బుద్ద రమేష్ పెద్ది శంకర్ పోతుగంటి శ్రీనివాస్ కూర శ్రీనివాస్ బుద్ధ లక్ష్మి నర్సయ్య మడిపాడగ రాము తదితరులు పాల్గొన్నారు.





# డీలర్ కుటుంబానికి అండగా నిలిచిన ఫౌండేషన్ చైర్మన్

- **మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బొంగు రాజేందర్ రెడ్డి**

**కొమురవెల్లి, అక్టోబర్ 21 (సిద్దిపేట పవర్)**

కొమురవెల్లి మండలంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన మ్యాకల యాదగిరి (డీలర్ యాదగిరి), అమ్మ మ్యాకల యాదమ్మ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.. అదే విధంగా బొంగు రాజేందర్ రెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటాను అని హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామానికి చెందిన నాయకులు మరియు BRR ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# తునికి ఖాల్సా లో ఘనంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

- **గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెల్లా మల్లేశం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

వర్గల్ మండలం తునికి ఖాల్సా గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా చేకూరి అందరూ సుఖసంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నర్సింలు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జెల్ల మల్లేశం, ఉపాధ్యాక్షలు స్వామి, కోశాధికారి యస్ రామ్ లక్ష్మాన్, ముదిరాజ్ సంఘం సభ్యులు:యం వెంకటేశం యస్. శ్యామ్ యస్ మహేష్ యస్ వెంకటేష్ ఏ. రవి యం పెంటయ్య కాకి పడగా వెంకటేశం ముదిరాజు పెద్దలు కుల సంఘం నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి 20 వేల ఆర్థిక సాయం అందజేసిన చిన్న నాటి మిత్రులు

- **ఎల్లప్పుడు ఆ కుటుంబానికి అండగా ఉంటాం. ఆకుల శ్రీనివాస్ జర్నలిస్ట్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ప్రతినిధి.**

1984 : 85 సంవత్సరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల( కే సి ఆర్ పాఠశాల ) దుబ్బాక లో ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన క్లాస్ మెట్స్ అయిన దుబ్బాక పట్టణానికి చెందిన చిన్ననాటి మిత్రుడు లోక రామ్మోహన్ ( నటరాజ్ టైలర్) రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాల వలన మరణించిన విషయం తెలుసుకుని మంగళవారం చిన్ననాటి మిత్రుల అందరి సహకారం తో కలిసి తమ వంతు సహాయంగా మృతుని భార్య లోక సునీత కు 20, 000 / వేల రూపాయలు( ఇరవై వేల రూపాయలు ) ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని చిన్ననాటి స్నేహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు ఆకుల శ్రీనివాస్(జర్నలిస్టు) , మర్గల సత్యానందం , పల్లె శ్రీనివాస్ ( బోస్) పెద్దపులి యాదగిరి, మచ్చ వెంకటేశం పాల్గొన్నారు.



# రిపోర్టర్ ను పరామర్శించిన DCC అధ్యక్షులు

**చేర్యాల, అక్టోబర్ 21 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో మండల N టీవీ రిపోర్టర్ కడుదూరు మహేందర్ రెడ్డి తండ్రి కడుదూరి బాలరెడ్డి కొద్ది రోజుల క్రితం చనిపోయాడు.. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు..బాలరెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అని, అలాగే మహేందర్ రెడ్డి కి ధైర్యాన్ని చెప్పారు ప్రతాప్ రెడ్డి..కార్యక్రమంలో చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి, మండల నాయకులు మంజి మల్లేశం, రఘువీర్, సోషల్ మీడియా అధ్యక్షులు అందె నాని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూమిని పాలరాజు, యువజన నాయకులు జంగిటి వేణు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల చదువు, భోజనం విషయంలో తగ్గేదే లేదు

**నంగునూరు, అక్టోబర్ 21(సిద్దిపేట పవర్)**


నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. మధ్యాహ్న భోజనం ఎలా పెడుతున్నారు అనే విషయాలను విద్యార్థులతో మాట్లాడారు. అన్నం, సొరకాయ టమాటా కూర, పప్పు చారు చేసినట్లుగా విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు కొలత ప్రకారం రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో ఫుడ్ చెకింగ్ టిచర్ రోజు మొత్తం ప్రక్రియను పర్యవేక్షణ చెయ్యాలని పిల్లలకు చదువు, మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల ను ఆదేశించారు.




# నారాయణరావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ కె హైమావతి.

**సిద్దిపేట పవర్ న్యూస్ అక్టోబర్ 23. ప్రతినిధి**

నారాయణరావు పేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిఎచ్ సి మేజర్ మైనర్ రిపేర్ లు చేస్తున్నందున పక్కన గల ఆయుష్ కేంద్రంలో ఆసుపత్రి సేవలు అందిస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేస్తూ సంతకాలు చేసినా ఆసుపత్రిలో లేరని ఆరా తీయగా మెడికల్ ఆఫీసర్ బాపు రెడ్డి 12 గంటలకు, ఎచ్ ఈ పాండు రంగాచారి 12.30 గంటలకు వెళ్ళారని, ఎచ్ ఎస్ లు సునీత లక్ష్మీ దేవిపల్లి, సుధారాణి రాఘవపూర్ లో ఫీల్డ్ విసిట్ వెళ్లారని ఇతర సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. మెడికల్ ఆఫీసర్, ఎచ్ ఈ రెగ్యులర్ గా వస్తున్నారా ఆరా తియ్యగా ఓపి, మూవ్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేసి నెలలో ఎక్కువ రోజులు టూర్ వెళ్తున్నట్లుగా రిజిస్టర్ రాస్తూ విధులకు రాకుండా తప్పించుకోవడానికి టూర్ అని చెప్పి వెళ్తున్నారని గ్రహించిన కలెక్టర్ రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి మెడికల్ ఆఫీసర్, ఎచ్ ఈ పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. చేసే వృత్తికి న్యాయం చెయ్యాలని విధులు సక్రమంగా నిర్వహించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





# యూఎస్ లో ఘనంగా దీపావళి సెలబ్రేషన్స్

**సికింద్రాబాద్, అక్టోబర్ 21 ( సిద్దిపేట పవర్ ):**

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని జార్జియా రాష్ట్రం అట్లాంటలో ప్రవాస హైదరాబాదీలు దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీపావళి వేడుకలను పురస్కరించుకొని తమ ఇండ్ల ముందు వివిధ రకాల పూలతో అందమైన రంగవల్లికలు వేసి అందులో దీపాలు పెట్టి సాంప్రదాయ బద్ధంగా సెలబ్రేషన్స్ చేసుకున్నారు. కాకర వత్తులు వెలిగించి దీపావళిని ఎంజాయ్ చేశారు. తాము ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఇలాగే దీపావళి సెలబ్రేషన్స్ నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని హైదరాబాద్ కు చెందిన మాలత్కర్ రాజు దీపిక తెలిపారు.

# నేడు దుబ్బాకలో మంత్రి గడ్డం వివేక్ పర్యటన..

- **చెక్కులను పంపిణీ చేయనున్న మంత్రి**
- **కాంగ్రెస్ ఇన్చార్జ శ్రీనివాస్ రెడ్డి**

**దుబ్బాక, సిద్దిపేట పవర్:**

దుబ్బాక నియోజకవర్గం లోని మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నేడు బుధవారం ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... గత కొంతకాలంగా పెండింగ్లో ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మంజూరైన చెక్కులను అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రం లోని శ్రీ రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ (నగరం) లో మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి చేతుల మీదిగా పంపిణీ చేయనున్నారు. ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ తాజా మాజీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు హాజరు కావాలన్నారు.

